తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
04 మే 2024
పేజీలు : 08
Follow :



## నియోజకవర్గంలో బలమైన శక్తిగా

# బీఆర్ఎస్



## పటాన్చెరు నుండి రికార్డు మెజార్టీ అందిస్తాం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు మే 2(జనం సాక్షి)**

త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్రామిరెడ్డికి పటాన్చెరు నియోజకవర్గం నుండి 50 వేలకు మించి రికార్డు మెజారిటీ అందిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి బూత్ కమిటీల సమావేశానికి ఎంఎల్ఏ జిఎంఆర్, లోక్ సభ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, శంకర్ యాదవ్, నియోజకవర్గ ప్రజాప్రతినిదులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలమైన క్యాడర్ కలిగి ఉందని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఓట్ల కంటే త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధిస్తామని తెలిపారు. సమర్థుడు, పరిపాలన దక్షుడు, ఉమ్మడి మెదక్ జిల్లా పైన పరిపూర్ణ అవగాహన కలిగిన వెంకట్రాం రెడ్డి విజయం సాధిస్తే..పార్లమెంటులో తెలంగాణ వాదం వినిపించడంతో పాటు మెదక్ అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. 5లో..

## పోలీస్ తనిఖీల్లో 4,21,000/- నగదు సీజ్

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 3 (జనం సాక్షి)**



లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీ లలో శుక్రవారం 4,21,000/- రూపాయలను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటికి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. గట్టు మండల కేంద్రములో నిర్వహించిన వాహన తనిఖీలో 2,49,000/-రూపాయలు, బల్గెర చెక్ పోస్టు వద్ద చేపట్టిన వాహన తనిఖీలో 92,000/- రూపాయలు, రాజోలి మండల కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీలో 80,000/- రూపాయలు ,మొత్తం 4,21,000/- రూపాయలను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## అక్కరకు రాని బిజేపికి ఓటు వేస్తే

# లెక్క తప్పుతాం..!

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



అక్కరకు రాని బిజేపికి ఓటు వేస్తే లెక్క తప్పుతామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ గంజ్ మార్కెట్ యార్డు ఆవరణలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ధర్మకర్త పోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ధర్మ కర్తలు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సి హెచ్ కృష్ణయ్య గుప్త, హామాలి సంఘం, లారీ అసోసియేషన్, దడువాయి సంఘం, చాట వర్కర్స్ సంఘం భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 70 సంవత్సరాల పాలమూరు జిల్లా వెనుకబాటు తనం , ఉమ్మడి రాష్ట్రంలో అణచివేత ధోరణి, ఎన్నో అవమానాలు, అభివృద్ధి లో వెనుకబాటు తో పడిన గోస అంతాఇంతా కాదనీ, కానీ ఇప్పుడు మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి మన రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నారని, మన పాలమూరు కు ఏమి కావాలో తెలిసిన నాయకుడు మనకు అండగా ఉన్నాడని, అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రేవంత్ రెడ్డి కి మరింత బలాన్ని చేకూర్చాలని ఆయన కోరారు. 5లో..

## బీసీలను విస్మరించిన

# డీకే అరుణను ఓడిస్తాం

### బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్




**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

బీసీలను విస్మరించిన ప్రధాన రాజకీయ పార్టీలకు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తప్పదని అదేవిధంగా బీసీలను నమ్మించి మోసం చేసి విభజించి పాలించాలని చూస్తున్న పాలమూరు బిజెపి అభ్యర్థి డీకే అరుణను ఓడిస్తామని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ అన్నారు. శుక్రవారం బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ లోక్ సభ ఎన్నికల బరిలో దాదాపు పది నుంచి పదిహేను మంది బీసీ బిడ్డలు పోటీలో ఉండడం నిజంగా బీసీలకు గర్వకారణం అన్నారు. 5లో..

## బిఆర్ఎస్‌కి బిగ్ షాక్

### కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ రాజు నాయక్

**నాగల్గిద్ద మే 03(జనం సాక్షి)**



నారాయణఖేడ్ మండల్ కొండల్ పూర్ తండా ఎంపీటీసీ రాజు నాయక్ టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి,రాష్ట్ర యూత్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్, పీసీసీ సభ్యులు శంకరాయస్వామి, నారాయణఖేడ్ ఇంచార్జి శశికళ యాదవ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, బంజారా నాయకులు రమేష్ చౌహాన్, మాలశెట్టి యాదవ్, కిసాన్ నాయక్ తదితరులు ఉన్నారు.



## మల్లికార్జునపల్లిలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**మునిపల్లి, మే 3 (జనం సాక్షి):**

మునిపల్లి మండలం మల్లికార్జునపల్లిలో శుక్రవారం నాడు కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తమ అభ్యర్థి సురేష్ శెట్కార్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. శెట్కార్ గెలుపుతో గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, సంగమేశ్వర్, విట్టల్ రెడ్డి, గోపాల్, వెంకటేష్, వీర్ శెట్టి, మహేష్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి బీజేవైఎం యువ మోర్చా మండల కన్వీనర్‌గా కొప్పుల శివ నియామకం

**కల్వకుర్తి మే 3 (జనం సాక్షి)**

కల్వకుర్తి మండలం జిలేళ్ళ గ్రామానికి చెందిన కొప్పుల శివ కల్వకుర్తి బీజేవైఎం యువ మోర్చా మండల కన్వీనర్‌గా నియమితులయ్యారు. కొప్పుల శివ గతంలో బీజేవైఎంలో పలు పదవులను సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు పార్టీలో క్రియాశీలక పాత్రను పోషించడం పట్ల బీజేవైఎం యువ మోర్చా మండల కన్వీనర్‌గా నియమించారు. ఈ సందర్భంగా కొప్పుల శివ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ అలాగే జిల్లా మండల నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అధిష్టానం సూచనల మేరకు గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం కోసం పార్టీ కోసం పని చేస్తానని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.



## చెరుకూరు గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం

**కల్వకుర్తి మే 3(జనం సాక్షి)**

కల్వకుర్తి నియోజకవర్గం లోని వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో శుక్రవారం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలలో అనుసరించే వ్యూహాలపై చర్చించారు. చదువుకున్న వ్యక్తి మాజీ ఐపీఎస్ అధికారి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం పార్టీలకతీతంగా ముందుకు రావాలని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కల్వకుర్తి నియోజకవర్గంలో గ్రామాల వారీగా ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భీమయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహ ముదిరాజ్, గ్రామస్తులు మైసయ్య, ఎండి అలీ,లాలయ్య యాదయ్య, మల్లయ్య, జంగయ్య, రామచంద్రయ్య, వెంకటయ్య, కొండల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే సహించం

**చిలప్ చేడ్ మే 03 (జనం సాక్షి):**

మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరి సంజీవ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో బిజెపి ఒక మతతత్వ వ్యవస్థను నడుపుతూ ఈ పార్లమెంట్ ఎన్నికలలో 380 నుండి 400 సీట్లు గెలుపొంది ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత పూర్వకంగా ఉన్నటువంటి రాజ్యాంగాన్ని మారుస్తామనడం వారి అహంకారపూరిత ధోరణికి నిదర్శనమని దుయ్యబట్టారు. రాజ్యాంగం మార్చడంతో ప్రజాస్వామ్య వ్యవస్థ దిబ్బ తింటుందని సామాన్య ప్రజల జీవితాలను కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టి దేశ ద్రోహానికి నాంది పలకడం సమంజసం కాదని రాజ్యాంగం జోలికి వస్తే దేశంలో



అధికంగా 80 శాతం వరకు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఇతర అనగారిన వర్గాల ప్రజలు ఎవ్వరూ కూడా సహించరని చాయివాలా గా ఉన్న తన జీవితానికి బంగారు భవిష్యత్తు నిర్మించుకొని దేశ ప్రధాని స్థాయిలో ఉండడానికి ఈ రాజ్యాంగమే పునాది అన్న విషయాన్ని మరిచి దానిని మార్చి వేయడం అనే ఆలోచనతో బిజెపి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లను గెలుపొంది ప్రజాస్వామ్య వ్యవస్థను కాస్త మతపరమైన సంస్కృతికి నాంది పలికేలా వ్యవహరిస్తుందని బిజెపి ఇప్పటికైనా తన ఆలోచనని అనుసరిస్తున్న విధానాన్ని మార్చుకోవాలని లేదంటే వచ్చే పార్లమెంటు ఎలక్షన్లో అన్ని వర్గాల ప్రజలు ఒక త్రాటిపైకి వచ్చి రాజ్యాంగబద్ధమైన ఓటుతోనే బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కల్లూరి సంజీవ, ఉపాధ్యక్షుడు తాళ్ల ఆనంద్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి సత్యం, మండల మాల మహానాడు అధ్యక్షులు బేగరి బాల్ రాజ్ నర్సాపూర్ మండల మాల మహానాడు అధ్యక్షుడు గోవు యాదగిరి, మండల ఉపాధ్యక్షుడు సుభాష్, సహాయ కార్యదర్శి కృష్ణ, సభ్యులు శ్రీనివాస్, సత్యం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బికేఆర్ ఫాండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ షూస్ అందజేత



**మక్తల్ మే 03 (జనం సాక్షి)**

వేసవి కాలంలో ఈనాడు లక్ష్య కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ప్రత్యేకంగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరానికి ఫాండేషన్ అధినేత బాలకృష్ణ రెడ్డి 40 విద్యార్థులకు స్పోర్ట్స్ షూస్ స్పోర్ట్స్ డ్రెస్ అందజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి రోజు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో మాకు భాగ్యసౌమ్యం కల్పించిన కోచ్ జగదీశ్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మీరందరు కూడ చక్కటి మెలకువలు నేర్చుకొని భవిష్యత్ లో ఎన్నో విజయాలు సాధించాలని తెలిపారు. అలాగే సురక్ష ఫాండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నెల రోజుల పాటు ప్రతి రోజు బనానా ఇవ్వనున్నట్లు ఫాండేషన్ రామకృష్ణ, జామునరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, గోపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పసుల రంజిత్ రెడ్డి, చందాపూర్ రాములు, ఉమర్ బిన్ శాలంబిన్, ఈనాడు లక్ష స్పోర్ట్స్ క్లబ్ జగదీష్, సీనియర్ క్రీడాకారులు భరత్, వెంకటేష్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్ మేట్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం

**కల్వకుర్తి మే 3(జనం సాక్షి)**

స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం కల్వకుర్తి నందు పదవ తరగతిలో 10/10 జిపిఏ సాధించిన కల్వకుర్తి డివిజన్‌లోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు క్లాస్ మేట్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మెడల్ మరియు సర్టిఫికెట్ ఇచ్చి ఘనంగా సన్మానించారు. మొత్తం కల్వకుర్తి డివిజన్‌లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో 15 మంది విద్యార్థులు 10/10 జిపిఏ సాధించడం జరిగింది. అందులో హాజరైన 8 మంది విద్యార్థులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా కష్టపడి భవిష్యత్తులో ఉన్నత




శిఖరాలను అధిరోహించి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు లక్ష్మీ నరసింహారావు, శోభన్ బాబు, డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీధర్ కృష్ణయ్య, సభ్యులు సంపత్ కుమార్, కిషను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం



**చిన్న శంకరం పేట మే 3 (జనం సాక్షి)**

చిన్న శంకరంపేట మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావుకు బిజెపికి ఓటు వేయాలని గజగట్లపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఆంజనేయులు, ఎం రాములు, ఎం రాజు జి కుమార్, జి శ్రీకాంత్, బి రవి, పి శేఖర్, ఎం నవీన్, ఆర్ బిక్షపతి, బి శ్యాములు, తదితరులు గ్రామస్తులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.



## పేద బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నీలం మధును గెలిపించండి

**తూప్రాన్ మే 3 (జనం సాక్షి):**

రైతులను ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపు చేస్తానని ప్రకటించిందని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పేద బడుగు బలహీనవర్గాల అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. బ్రాహ్మణపల్లి వెంకటాపూర్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఆరు హామీలను ఇచ్చారని ఆరు హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందని అన్నారు. పేదలకు అండగా ఉండి ఏ కష్టం వచ్చినా ఆదుకొని వ్యక్తి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అని ఆయన నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకుందని అన్నారు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి నాయకుడు నీలం మదును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ నాయకులు ఎల్లారెడ్డి మహేందర్ రెడ్డి, యాదగిరి, సత్యనారాయణ, పోచమ్మ, నర్సింలు, అభిలాష్, రమేష్, రాజు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించండి

**తూప్రాన్ మే 3( జనం సాక్షి):**



అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి తెలిపారు. మండలంలోని నాగాలపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు కూలి పనులు చేసి కరుగుతూ ఓటేయాలని కోరారు. అనంతరం నాలపల్లి గ్రామంలో ఇంటింటికి టిఆర్ఎస్ అభ్యర్థి వెంకటం రెడ్డిని గెలిపించాలని కోరుతూ కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ గౌడ్, కృష్ణారెడ్డి, రాజిరెడ్డి, శ్రీను, మల్లారెడ్డి, సంతోష్ రెడ్డ, నరసింహారెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- ముదిరాజులంతా బిఆర్ఎస్ వైపు
- మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి

**తూప్రాన్ మే 3 (జనం సాక్షి)**
కెసిఆర్ హయం లోని అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే వ్యక్తి మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని ముదిరాజులందరూ భారీ మెజార్టీతో గెలిపించాలని మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి తెలిపారు ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన



పాల్గొని ప్రసంగించారు. మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి సంపూర్ణ మద్దతు తెలిపారు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని విధాలుగా ముదిరాజులకు సహాయ సహకారాలు అందించారని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కెసిఆర్ అవకాశం ఇచ్చారని ముదిరాజులకు సమన్వత స్థానం కల్పించిన కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తూప్రాన్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు జిన్నా రాజు మన్నే కృష్ణ గుమ్మడి శ్రీనివాస్ పాండు సత్యనారాయణ పిట్ల చంద్రం మాట్లాడుతూ వెంకట్రాంరెడ్డి ఇక్కడి ప్రజలకు సుపరిచితులు అని మంచి మనసున్న మనిషి కష్టపడే వక్తి అని అలంటి వారు మన ఎంపీ అయితే బాగుంటుందని కాబట్టి వారిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.

# జక్లేర్ చెరువు కట్టపై రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలి

## తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



**మఖ్తల్ మే 03 (జనం సాక్షి)**
మక్తల్ మండల పరిధిలోని జక్లేర్ చెరువు కట్టపై రహదారి కంకర రాళ్లతో అధ్వానంగా తయారైందని తక్షణమే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జక్లేర్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుమారు 8 నెలల క్రితం ఓ పార్టీ నేతలు ఎగుడు దిగుడుగా గుంతల మయమైన రహదారికి మరమ్మతులు చేపట్టుటకై ఉన్న బీటీ రహదారిని మొత్తం తవ్వి రహదారిని చదును చేశారని కానీ చదును చేసిన కంకరపై కనీసం బూస కూడా వేయకుండా వదిలేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలే వేసవి మండిపోతుండడంతో ఏమాత్రం వాహనాల టైర్లు మెత్తగా ఉన్నా పంక్చర్లయ్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ రహదారిని గుర్తించి రహదారిపై బీటి రోడ్డు వేసి వాహనదారుల ఇబ్బందులు తొలగించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు ఎన్.తిరుపతి, రాజా గౌడ్, సప్పటి చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న ఎంపీ అభ్యర్థి

**మల్దకల్ మే 3 (జనం సాక్షి)**
ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శుక్రవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భారత్ ప్రసాద్ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి శేష వస్త్రంతో పట్వారి అరవిందరావు, అర్చకులు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శివారెడ్డి రామాంజనేయులు,దామ నాగరాజు, వెంకటేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలకై కృషి చేయాలి

## డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డా. రవీందర్ నాయక్

**బిజనేపల్లి మే 3 (జనం సాక్షి)**
ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెంచేందుకు వైద్యులు కృషి చేయాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డా రవీందర్ నాయక్ వైద్యులకు సూచించారు. జిల్లాల పర్యటనలో బాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలోని బిజనేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా కె సుధాకర్ లాల్‌తో కలసి శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న సేవల రికార్డులను పరిశీలించారు. ఈ సంధ్భంగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డా రవీందర్ నాయక్ మాట్లాడుతూ..నాగర్ కర్నూలు జిల్లాలో బిజినేపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు అభినందనీయం అని, ఆసుపత్రి నిర్వహణలో ప్రజలకు అందుతున్న సేవలలో నాణ్యతగా ఉన్నాయని



తెలిపారు. ఫార్మసీ నిర్వహణను ఆన్లైన్ ఆఫ్లైన్‌లో పరిశీలించారు. అత్యవసర మందులు అన్ని అందుబాటులో ఉన్నాయనీ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు ఉన్నాయని వైద్యుల పనితీరు అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, డిప్యూటి డిఎమ్ఎచ్ఓ డా. వెంకట్ దాస్, ప్రోగ్రాం అధికారులు డా.రవి కుమార్ నాయక్, డా. సాయినాథ్ రెడ్డి, డా. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ధీమాతో జోరుగా బిజెపి ఇంటింటి ప్రచారం

**కృష్ణ మే 03 (జనం సాక్షి)**
మండలం కున్సీలో గ్రామంలో బీజేపీ బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి డీకే అరుణమ్మ కు మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ, గ్రామంలో ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరే



విదంగా కేంద్ర ప్రభుత్వం పథకాలు ఉన్నాయాని, అంతేకాకుండా సనాతన ధర్మం మిగలాలి అంటే మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ మళ్ళీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావాలని అన్నారు. ఈ సందర్భంగా అలిగేరి మహేష్ కాంగ్రెస్ పార్టీ నుండి బీజేపీలోకి చేరడం జరిగింది. కార్యక్రమం లో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.శ్రీనివాస్ లు, నల్లే నర్సప్ప, దండు రాఘవేంద్ర, జెగ్గిలి హన్మంతు, కుర్వ బాలరాజ్, జనార్దన్ గౌడ్, పిట్టల చంద్రశేఖర్, నల్లే సైబన్న, అలిగేరి శివాజీ,మెంబెర్ మహదవప్ప, బూత్ అధ్యక్షులు సుగురెడ్డి, ఉప్పరి శరణప్ప, కట్ల మహాదేవ్, జెగ్గిలి నర్సిమా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చేర్యాల మే 03 (జనం సాక్షి):**
అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ చేర్యాల మండల సమితి ఆధ్వర్యంలో 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణంలోని సంఘం కార్యాలయం ముందు జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్ మాట్లాడుతూ.. 1959 మే 3న ఢిల్లీ కాన్పూర్ లో భగత్ సింగ్, చేగువేర ఆశయం కోసం ఏర్పడిన అటువంటి యువజన సంఘం అఖిల భారత యువజన సమాఖ్య ,హక్కుల సాధనకై ఆవిర్భవించి నాటి నుంచి నేటి వరకు ఎన్నో పోరాటాలు చేసి హక్కులని సాధించడం జరిగిందని, 65వ వార్షికోత్సవాల సందర్భంగా భగత్ సింగ్ గ్యారెంటీ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలని దేశంలో యువతను విస్మరించి మతోన్మాదం పేరుతో పాలన కొనసాగిస్తున్నా ఈ మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇప్పటివరకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేని నిస్సహాయ పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం వుంది, స్విస్ బ్యాంక్‌లో దాచిన నల్ల ధనాన్ని వెలికి తీస్తానని చెప్పినటువంటి మోడీ ఇప్పటివరకు దాని ఊసే లేదని విమర్శించారు. ఇప్పటికైనా యువత మేలుకొని పోరాటాలు చేసి తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, పొన్నబోయిన మమత, భీమనపల్లి వరలక్ష్మి, ఏఐవైఎఫ్ మండల నాయకులు తవుసుపల్లి భిక్షపతి, గడ్డి పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ అభ్యర్థి వెంకటరామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి రాజు

**చిన్న శంకరం పేట మే 3 (జనం సాక్షి)**
సంగాయపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకానికి వెళ్ళేటటువంటి గ్రామ ప్రజలకు మన ఎంపీ అభ్యర్థి అయినటువంటి వెంకట్రాంరెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని రాబోయే తరానికి యువత నిరుద్యోగులు కాకుండా ఆ ఉద్యోగాలకు సరిపడే చదువులు చదువుకోవడానికి డబ్బు లేనటువంటి యువతకి డబ్బు సమకూర్చి ఫ్రీగా కోచింగ్ ఇచ్చి ఉద్యోగాలు వచ్చేంతవరకు మీ వెంటే ఉంటానని హామీ ఇచ్చినటువంటి వెంకటరామిరెడ్డి కి అత్యధిక మెజారిటీతో కారు గుర్తుకు ఓటు వేసి మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా గెలిపించుకోవాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షులు పట్లూరి రాజు, సంగాయపల్లి టిఆర్ఎస్ అధ్యక్షులు తోట రమేష్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గొల్ల యాదగిరి యాదవ్, టిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ చల్ల రాజు యాదవ్, టిఆర్ఎస్ కార్యకర్త ఐరని సిద్ద గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐరన్ బాల గౌడ్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## 80 గ్రాముల గంజాయి పట్టివేత

**మక్తల్ మే 03 (జనం సాక్షి)**

అక్రమంగా నిల్వ ఉంచిన గంజాయి పట్టుకున్న సంఘటన మక్తల్ మండలంలోని కాచువార్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాచువార్ గ్రామ శివారులో గల మహాలక్ష్మి దాబా లో వంట పని చేసే అనిల్ పాండే అనే వ్యక్తి మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన వ్యక్తి దాబాలో పనిచేస్తూ గంజాయి అమ్ముతున్నాడన్న పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి గంజాయి పట్టుకోని పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు. అనంతరం విచారణ చేపట్టి అక్రమంగా 80 గ్రాముల గంజాయి నిల్వ ఉంచి అమ్ముతున్న అనిల్ పాండే పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గంజాయి పొలంలో గాని, పెరటిలో గాని పెంచిన మరియు నిల్వ ఉంచి అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.



## రేషన్ బియ్యం పట్టివేత

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)**

జిల్లా కేంద్రంలో సుభాష్ రోడ్‌లోని నర్సింలు, అనంతయ్యలకు చెందిన ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచినారని, పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 4.08 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన నర్సింహులు, అనంతయ్యలపై సివిల్ సప్లై ఆర్ఐ కళప్ప పంచనామానంతరం 6ఏ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## పాలమూరు ప్రగతికి అరుణమ్మను గెలిపిద్దాం

**మాగనూరు మే 03 (జనం సాక్షి):**

వెనుకబడిన పాలమూరు ప్రగతి కోసం బిజెపి అభ్యర్థి డి.కే.అరుణమ్మను గెలిపిద్దామని బిజెపి నాయకులు కార్యకర్తలు మండలంలోని నేరడుగంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశ రక్షణ కోసం అభివృద్ధి కొరకు పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బిజెపిని గెలిపించాలని బిజెపి నాయకులు వినోద్ గౌడ్,పి ఎసిఎస్ డైరెక్టర్ భిమేష్, అంజీలప్ప, లక్ష్మణ గౌడ్, తెలుగు రాజు, మల్లేష్, ఉగ్గి మహేష్, చంద్రుడు, విరేష్, కాశీ, బాలప్పా ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతాన్ని వ్యక్తిగత విశ్వాసంగా చూడాలి

- బిజెపి ప్రభుత్వ హయాంలో అణగారిన వర్గాలపై దాడులు
- ఉమ్మడి పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి

**బిజినేపల్లి మే 3 (జనం సాక్షి)**

మతాన్ని వ్యక్తిగత విశ్వాసంగా చూడాలని ప్రభుత్వము ప్రభుత్వాధినేతలు దేశంలోని అన్ని మతాలకు సమాన దూరంలో ఉండి లౌకిక పాలన సాగించాలని బోధిస్తున్న రాజ్యాంగ విలువలను బిజెపి ప్రభుత్వం ఎందుకు పాటించడం లేదని ఉమ్మడి పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 10 సంవత్సరాల మోడీపాలనలో దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల పైన అనేక రకాల దాడులు జరిగాయన్నారు. మోడీ ప్రభుత్వం అత్యంత అవినీతి ప్రభుత్వం అని రుజువు చేయడానికి ఎలక్టోరల్ బాండ్లు చట్ట సవరణను సుప్రీంకోర్టు కొట్టి వేసిన బిజెపి ప్రభుత్వం ఆ చట్టాన్ని ఎందుకు




సమర్థించుకుంటుందో ప్రజలకు చెప్పాలన్నారు. ప్రజల పక్షాన మాట్లాడుతున్న అనేకమంది మేధావులను. రచయితలను. జర్నలిస్టులను. కవులను. కళాకారులను. వివిధ కేసులలో వారిని ఇరికించి విచారణ లేకుండా బేల్ రాకుండా సంవత్సరాలపాటు వారు జైల్లో మగ్గిపోయే విధంగా ఎందుకు చేశారో చెప్పాలన్నారు. బిజెపి ఈ 10 సంవత్సరాల పాలనలో 70 సంవత్సరాలు దేశాన్ని వెనక్కి నెట్టిందని గుత్తాధిపత్యం చేస్తూ మూడవసారి ప్రజల ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నారని అటువంటి అవినీతిపరులకు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. తెలంగాణలో 2014 నుండి 2023 వరకు పదివేల పాటు అత్యంత అవినీతి కర ప్రజాస్వామిక నిరంకుశ పాలన సాగించిన భారత రాష్ట్ర సమితి పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించిన రాష్ట్ర ప్రజలు కేంద్రంలో గత పదివేల మోడీ ప్రభుత్వ పాలన గురించి కూడా తెలంగాణ ప్రజలు లోతైన అవగాహన కలిగి బిజెపి నాయకులను నిలదీస్తూ కేంద్రంలో వారి పాలన వైఫల్యాలపై ప్రజలు ప్రశ్నించాలని. గత పది సంవత్సరాల పాలనలో మోడీ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేశారో చెప్పకుండా హిందూ ముస్లిమ్ల మధ్య విద్వేషాలు పెంచే రాజకీయాలు చేస్తున్నారని నిలదీయాలన్నారు. దళితులు . మైనార్టీలు. మహిళల పట్ల వారి సిద్ధాంతం ఆచరణలో నిండి ఉన్న వివక్షపూరిత ఆధిపత్య ధోరణులను కూడా ప్రజలు ప్రశ్నించాలని ఆయన కోరారు. నిత్యవసరాల సరుకు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రజలు మేలుకొని బిజెపి పార్టీకి మూడవసారి అవకాశం ఇవ్వకుండా ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు. ముత్తయ్య. రామగిరి ప్రకాష్. రవి చందర్. శ్రీదేవి .ఖలీల్. సత్యనారాయణ. లక్ష్మీనారాయణ. ఘటన .యాదయ్య. సత్య. తదితరులు ఉన్నారు.

# వంశీని గెలిపించి రేవంత్‌కు కానుక ఇద్దాం

**వాకిటి శ్రీనివాస్**

**మాగనూరు మే 03 (జనం సాక్షి):**

పాలమూరు కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని గెలిపించి సిఎం.రేవంత్ రెడ్డికి కానుకగా ఇద్దామని మాగ నూరు మండల కాంగ్రెస్ నాయకుడు వాకిటి శ్రీనివాస్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా గురువారం ఉదయం మండల కేంద్రంలో 67 బూత్ లోని శివకాలనీ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో 6 గ్యారంటీలను ఓటర్లకు వివరించారు, ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం, సబ్సిడీ గ్యాస్, 200 యూనిట్లు ఉచిత కరెంటు, రైతు బంధు , 2 లక్షల రుణమాఫీ, తో పాటు సంగబండ రాయి పగుల గొట్టి, సంగబండ రిజర్వాయర్ నిర్వాసితులకు పరిహారం ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే ఇప్పించి, 25 వేల ఎకరాల పైగా సాగునీటి అందించిన ఘనత వంశీచంద్ రెడ్డికే దక్కుతుందన్నారు.అందుకే ఈ ప్రాంత ప్రజలను సాగునీటిని అందించిన పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్‌ను గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇద్దాం అని అన్నారు. ఈ ప్రచారంలో మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, సీనియర్ నాయకులు ఉజ్జల్లి కృష్ణయ్య, ఉదయ్ శెట్టి, దండు సత్యనారాయణ, వేణుగోపాల్, మండల యూత్ అధ్యక్షులు దండు ఆనంద్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, గడ్డం వెంకటయ్య, మారెప్ప, బాలప్ప, తాయప్ప,



వెంకటయ్య, రాజు, దేవప్ప, నరేష్, దండు వాభి, కిష్టప్ప, తిమ్మప్ప, లక్ష్మీనారాయణ గౌడ్, బివి ఎన్ నరేష్, టి. రాము, రవి, భాస్కర్, కృష్ణారెడ్డి, సగరం మధు, సంజీవ్ రెడ్డి, బుక్క మొగలాలి, దత్తు, రాము, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి మరో అవకాశం ఇవ్వండి



**మక్తల్ మే 03 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి నరేంద్ర మోడీని మరోసారి ప్రధానిగా చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అన్నారు. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 174, 178, 179 బూతులలో పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మరింత అభివృద్ధి జరగాలంటే మరో మారు నరేంద్ర మోడీ ప్రధాని అవ్వాలని అప్పుడే దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తారని అన్నారు. దేశ ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా కృషి చేస్తున్న ఘనత భారతీయ జనతా పార్టీకి దక్కుతుందన్నారు. ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ఎంతో అభివృద్ధి జరిగిందని కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి, జిల్లా నాయకులు కల్లూరి నాగప్ప, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దేవారింటి నరసింహారెడ్డి, కావలి వెంకటేష్, సుకన్య శేఖర్, మల్లికార్జున్, అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కౌన్సిలర్ ఈసారి నాగప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేంద్ర, లింగం, బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, బీజేవైఎం నాయకులు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

## మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



మండుటెండలో సైతం ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి తరుపున జోరుగా ప్రచారం నిర్వహించిన మాజీ శాసనసభ్యుడు ఎస్.రాజేందర్ రెడ్డి. పేట జిల్లాలోని శుక్రవారం ఉదయం 10 గంటల సమయం లో స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి విగ్రహం నుండి పాదయాత్రగ రోడ్డు షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ పేట జిల్లాను కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేశారని అట్టి నారాయణ పేట జిల్లాను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలగిస్తామని చెప్పడం ఎంతో భాద గ ఉందని ఆయన పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లా ఉండాలి అంటే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డిని ఆద్యాధిక మెజారిటీ తో గెలిపించాలని అప్పుడు గాని కాంగ్రెస్ పార్టీలో చలనం వస్తోందని ఆయన తెలిపారు. రోడ్డు షోలో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించుకుంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీగా బిఆర్ఎస్. పట్టణ అధ్యక్షులు విజయ సాగర్, చిన్నారెడ్డి బసపురం వెంకటి గట్టు రాఘవరెడ్డి, గురు లింగప్ప బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఎస్సార్ రెడ్డి ది దొంగ ప్రచారం

**కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లాను రద్దు చేస్తారని మాజీ ఎమ్మెల్యే ఎస్సార్ రెడ్డి దొంగ ప్రచారం చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి సలీం శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. నారాయణపేట జిల్లాను రద్దు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గాని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు కూడా ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు. ఎస్సార్ రెడ్డికి దమ్ముంటే నిరూపించాలన్నారు. ప్రజల సంక్షేమం మరిచి ఆహంకారంతో వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యేకు ప్రజలు తగిన బుద్ధి చెప్పిన ఆయనలో మార్పు రాలేదన్నారు. జిల్లా ఏర్పాటులో ఎస్సార్ రెడ్డిది ఎలాంటి పాత్ర లేదన్నారు.అన్ని వర్గాల ప్రజలు, యువకులు జిల్లా కావాలని ఉద్యమిస్తే ప్రజల ఆకాంక్ష ను ఎమ్మెల్యేగా అప్పటి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా ముఖం చాటేశాదన్నారు జిల్లా కావాలని ఉద్యమిస్తే పోలీసులతో యువకులపై లాఠీచార్జీ చేయించిన ఎస్సార్ రెడ్డికి జిల్లా గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పోరాడి సాధించుకున్న జిల్లాను, జిల్లా ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ ప్రభుత్వం గౌరవిస్తుందని, జిల్లాను రద్దు చేసే ప్రసక్తే లేదన్నారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తూన్నారని, ఇలాంటి దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత సృష్టించాలని చూస్తున్న మాజీ ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ పార్టీకి ఎంపి ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కదన్నారు.



## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

**ఆత్మకూర్/ వనపర్తి మే 3 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీ చందు రెడ్డిని గెలిపించాలని శుక్రవారం దేవరపల్లి గ్రామంలో మక్తల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజ్ యాదవ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో తులసిరాజు యాదవ్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక చేసిన సంక్షేమ పథకాలను దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని ఎంపీగా వంశీ చంద్రారెడ్డిని ఆదరించి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గోవర్ధన్, ఎంపీటీసీ సోమాంజి, చిన్న కురుమన్న, శేఖర్ తిరుపతయ్య, వెంకటేష్, సతీష్ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించాలి..బిజెపిని ఓడించాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్**

**వీపనగండ్ల మే 3 (జనం సాక్షి)**

వీపనగండ్ల సిపిఎం మండల కమిటీ సమావేశం పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మత రాజ్యం వద్దు, ప్రజాస్వామ్యం ముద్దు బిజెపి బందిఖాన నుండి, దేశాన్ని విముక్తి చేద్దామని పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ..మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఇందుకోసం హస్తం గుర్తుకు ఓటు వేయాలని సిపిఎం ప్రజలకు పిలుపునిస్తుందని తెలిపారు. మోడీ పాలన ప్రజల సమస్యలు పరిష్కరించడంలో




విఫలమైందని, ఎమర్జెన్సీ ని మించిన నియంతృత్వ పోకడలు అనుసరిస్తుందని అన్నారు. రాజ్యాంగం మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక విలువల మీద దాడి చేస్తుందన్నారు. మతం పేరుతో, రాముడు పేరుతో ప్రజల దృష్టిని మళ్లిస్తుందన్నారు. ఈసారి మళ్లీ అధికారుల్లోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేసి, మత రాజ్యాని స్థాపించాలని ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల్లో మోడీని గద్దె దించడం ద్వారా దేశాన్ని కాపాడుకుందామని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న పోరాటాలకు సిపిఎం అండగా నిలుస్తుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి దాని మిత్రపక్షాలుగా ఉన్నటువంటి పార్టీలను కూడా ఓడించాలన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మహబూబ్ బాషా, శాంతమ్మ, మురళి, మండల కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, బాల గౌడ్, నాగరాజు, సి.హెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, ఖాజా హుస్సేన్,రవి ప్రసాద్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు

**వనపర్తి బ్యూరో మే03( జనంసాక్షి)**

వనపర్తి జిల్లాలో ని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు పనిచేయుచున్న స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వారు మాట్లాడుతూ మే 13వ తేదీన ప్రతి ఓటరు ఖచ్చితంగా ఓటు వేయాలని ఎస్సైలు పిలుపునిచ్చారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు తన ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలని సిసిఎస్ఎస్ఐ యుగంధర్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు నరేష్, వెంకటస్వామి పిలుపునిచ్చారు.




## బీసీలను విస్మరించిన డీకే అరుణను ఓడిస్తాం

మొదటి పేజీ తరువాయి..

గత కొన్ని రోజులుగా మేము కల్పించిన బీసీ అవగాహనలో భాగంగా బీసీ బిడ్డలు బరిలో నిలిచారన్నారు. మహబూబ్ నగర్ లోక్ సభ పరిధిలో బరిలో ఉన్న బీసీ అభ్యర్థులలో ఈ నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన అభ్యర్థిని గుర్తించి వారికి బీసీ సమాజ్ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి వారు గెలుపునకు కృషి చేస్తామని శ్రీనివాస్ సాగర్ తెలిపారు. మూడు ప్రధానరాజకీయ పార్టీలకు పార్లమెంట్ అభ్యర్థులుగా బీసీలకు కేటాయించాలని పలుమార్లు విన్నవించుకున్న మా మాటలు పెడచెవిన పెట్టి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకే మూడు ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులుగా ప్రకటించాయనీ, ఈ మూడు ప్రధాన పార్టీలు ఈసారి బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోబోతున్నాయని ఆయన చెప్పారు. ఈ ప్రధాన పార్టీలు బీసీల పట్ల చూపెడుతున్న కపట ప్రేమను బీసీ సమాజం మొత్తం గమనిస్తుందని, ఈ ఎన్నికల్లో తమ ఏంటో చూపించడానికి బిసి వర్గాలు సిద్దంగా ఉన్నాయని శ్రీనివాస్ సాగర్ పేర్కొన్నారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా విషయానికొస్తే గద్వాల నియోజకవర్గంలో అత్యధిక సామాజిక వర్గం కలిగిన వాల్మీకులకు భారతీయ జనతా పార్టీ సీటు కేటాయించినట్లే కేటాయించి అక్కడ మాజీ ఎమ్మెల్యే హోదాలో డీకే అరుణ తమ పార్టీకే చెందిన బిజెపి అభ్యర్థి ఓటమికి కారణమైందన్నారు. గద్వాలలో కాంగ్రెస్ నుండి బీసీ అభ్యర్థి పోటీ చేయగా, బిజెపి నుండి మరో బీసీ అభ్యర్థిని బరిలో దింపి డీకే అరుణ బీసీల మధ్య బీసీలకు చిచ్చుపెట్టి బిఆర్ఎస్ అభ్యర్థి అల్లుడు అయిన కృష్ణమోహన్ రెడ్డి గెలుపుకు పూర్తి సహకారం అందించింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. గద్వాలలో డీకే అరుణ బలమైన నాయకురాలని ఆమె ఇలాకాల బిజెపి అభ్యర్థికి డిపాజిట్ కూడా రాకపోవడం శోచనీయమన్నారు. అక్కడ బీసీ అభ్యర్థి గెలిస్తే తమ ఉనికికే ప్రమాదం అని భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గంలో బీసీల ఆధిపత్యం ఉంటుందని గ్రహించి పార్టీలు వేరైనా టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపులో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కీలకపాత్ర పోషించారనేది పచ్చి నిజమని, ఈ విషయం నియోజకవర్గమే కాక వ్యాప్తంగా అందరికీ తెలుసని ఆయన అన్నారు. గద్వాల తరహా రాజకీయాలు పాలమూరు పార్లమెంట్ పరిధిలో చెయ్యాలని చూస్తున్న పాలమూరు బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీ సమాజం తహతహలాడుతుందని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు ద్వారా డీకే అరుణకు తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

## నియోజకవర్గంలో బలమైన శక్తిగా బిఆర్ఎస్

మొదటి పేజీ తరువాయి..

రాబోయే పది రోజులపాటు ప్రతి కార్యకర్త గడపగడపకు తిరిగి బిఆర్ఎస్ పార్టీ ఆవశ్యకతను వివరించి, కారు గుర్తుపై ఓటు వేసేలా కృషి చేయాలని కోరారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ఆయా మండలాల, డివిజన్లు, మున్సిపాలిటీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మకూరులో బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం

**ఆత్మకూర్ / వనపర్తి మే 3 (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలోని బాలకృష్ణాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తు ఓటు వేసి మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని ఓటర్లను కోరారు. ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి మద్దతుగా ఆత్మకూరు మండలం బాలకిష్టపూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గడప గడపకు ప్రచారం నిర్వహించి బ్యాలెట్‌లో 3వ నెంబర్ కార్ గుర్తుకి ఓటు వేసి మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించగలరని ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారం చేపట్టి గ్యారంటీలు అమలు చేయని కాంగ్రెస్ నాయకులు ప్రచారానికి వస్తే



నిలదీయాలని రవికుమార్ యాదవ్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైసీపీ కోటేష్ వీరేశంతో పాటు ఆత్మకూరు మండల బిఆర్‌యస్ కమిటీ బాలకిష్టపూర్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్కరకు రాని బిజేపికి ఓటు వేస్తే లెక్క తప్పుతాం

గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలనలో మహబూబ్ నగర్ పట్టణం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని, ఏ విలువైన ప్రాజెక్టులు ఇక్కడికి రాలేదని ఆయన ఆరోపించారు. మిషన్ భగీరథ పేరున వేలకోట్ల రూపాయలతో ఏమి చేశారని, ఎవరికి తాగునీరు అందించారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికీ తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన మండిపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో ఉత్తర తెలంగాణలో మార్కెట్ యార్డులు మాడల్ మార్కెట్‌గా ఉంటాయని వాటిని తలతన్నే రీతిలో మన మహబూబ్ నగర్‌లో మార్కెట్ యార్డు ను తయారు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరిని సమానంగా చూస్తుందని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి వంశీచంద్ రెడ్డిని భారీ మెజారిటీతో ఎంపి గా గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, పోల శ్రీనివాస్, రషీద్ ఖాన్, జాజిమొగ్గ నర్సింహులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కృష్ణయ్య గుప్త, సంజీవ్ గౌడ్, బాలకిష్టయ్య, బాలరాజు, రాగిరి తిరుపతయ్య, హరిప్రసాద్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

**కోహెడ మే 03 (జనం సాక్షి)**

మండల కేంద్రంలోని పోచమ్మ వాడలో శుక్రవారం బిఆర్ఎస్ కోహెడ గ్రామ శాఖ అధ్యక్షులు బండ వెంకటస్వామి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోహెడ సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయిన పల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మణ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెరుగు నరేందర్ రెడ్డి, లింగారెడ్డి మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, ఉప సర్పంచ్ యాద అశోక్, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, యువత అధ్యక్షులు జాలిగం శంకర్, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ రావు, మాజీ ఏఎంసి డైరెక్టర్ ముంజ సంపత్, బైరినేని సుకుమార్ రావు, ఉల్లెంగల లింగ చారి, తిప్పారపు శ్రీనివాస్, గోవిందు సురేష్, బసవరాజు రాకేష్, గడ్డం మహేష్, దాన బోయిన కిష్ట స్వామి, రేవోజు శరత్, ఆరే జగదీష్, వేల్పుల జాన్, తలారి నరసయ్య, వేల్పుల నారాయణ, బందెల నరసయ్య, బసవరాజు రాజశేఖర్, గడ్డం రాజేష్, గట్టు నాగరాజు, బందెల రాజమౌళి, పొన్నాల అజయ్, లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నందు ఎన్సిడి రివ్యూ సమావేశం

చిత్రంలో మాట్లాడుతున్న డాక్టర్ రిజ్వానా తన్వీర్

మానవపాడు, మే 3 (జనం సాక్షి)

జోగులాంబ గద్వాల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము మానవపాడు నందు డాక్టర్.. రిజ్వానా తన్వీర్ ఆధ్వర్యంలో, శుక్రవారం అన్ని గ్రామాల ఏఎన్ఎంలకు, ఎమ్మెల్ హెచ్పి స్టాఫ్ మరియు సూపర్వైజర్ క్యాడర్ అందరికీ ఎన్సీడీ పై రివ్యూ మరియు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్స్ క్రియేషన్, లింకింగ్ సంబంధించిన వివరాలు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి రాజు..అందరు ఏఎన్ఎంలకు తెలిపారు. ప్రతిరోజు ఎన్సిడి ఫాలో అప్ తోపాటు ఆయుష్మాన్ భారత్ కార్డులు కూడా లింక్ చేసి ఎన్సీడీ సూపర్వైజర్ కు తెలిపాలని తెలిపారు ఇట్టి కార్యక్రమానికి ఎన్సిడి కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్బూల్, పీహెచ్సీ సిబ్బంది. సూపర్ వైజర్స్ సంధ్యారాణి, చంద్రన్న, పిహెచ్ఎన్ హెలెన్ పాల్గొన్నారు.



## ఎరుకలి దేవమ్మ భౌతిక దేహాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

(శ్రీరంగాపూర్ మే 3 (జనం సాక్షి)

శ్రీరంగాపూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఎరుకలి దేవమ్మ భౌతిక దేహాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు ఎరుకల దేవమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న సాయంత్రం మరణించడం జరిగింది. ఈమె ఆరోగ్యానికి గత పది సంవత్సరాల నుండి డాక్టర్ చిన్నారెడ్డి ఆరోగ్యశ్రీ నుండి మందులు ప్రభుత్వం నుండి ఇవ్వడం జరిగింది. భౌతిక దేహాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని పూల మాలతో పరమశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు గౌడ్ మన్యం మాజీ సర్పంచ్ కుమ్మరి నాగన్న గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు దశరథం లోకి నాయుడు సాయన్న మెంటపల్లి శ్రీనివాసులు రామచంద్రయ్య కుమ్మరి చిన్న టక్కు రాముడు సుగ్రీవుడు తదితరులు పాల్గొ ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళ లా మీకు సహాయపడుతుంది అని చెప్పి కుటుంబానికి భరోసా ఇచ్చారు.



## విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

(శ్రీరంగాపూర్ మే 3 (జనం సాక్షి)

శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన సత్రీమీన్ అనే విద్యార్థి 9.2 మార్కులు సాధించడం జరిగింది. మండలంలో స్కూల్ ఫస్ట్గా సాధించింది విద్యార్థిని వనపర్తి శాసనసభ్యులు తుడిమేగా రెడ్డి సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు ఎండి వహీద్, సయ్యద్ నవీన్ ఎండి సమీర్ పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి

### గద్వాల రూరల్ ఎస్సై పర్వతాలు

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 3 (జనం సాక్షి)

సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్తగా ఉండటం మంచిదని గద్వాల రూరల్ ఎస్సై పర్వతాలు అన్నారు. జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు గద్వాల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, ప్రజలు వాటికీ గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, డబ్బుల



పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930కి సమాచారం అందించి ఎన్సిఆర్పి పోర్టల్లో ఫిర్యాదు చెయ్యాలని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేస్తే సైబర్ వారియర్స్ పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సైబర్ నేరగాళ్ల బ్యాంకు అకౌంట్లను ఫ్రీజింగ్లో ఉంచడం జరుగుతుందనీ, తరవాత కోర్టుల అనుమతి ద్వారా ప్రాసెస్ చేసి బాధితులకు డబ్బులు తిరిగి ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటి వరకు 36 వేల రూపాయలను రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని అన్నారు. అనంతరం గంజాయి, కల్తీ కల్లు, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలను తెలియజేసే, దానికి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ లను తెలియజేసే పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేవైఎం మండల అధ్యక్షునిగా వెంకటేష్ నాయక్ నియామకం

### నియామక పత్రం అందజేసిన జిల్లా బీజేవైఎం అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్

వనపర్తి బ్యూరో మే 03 (జనం సాక్షి)

వనపర్తి మండల భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షులుగా కాట్రావత్ వెంకటేష్ నాయక్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని జిల్లా బీజేవైఎం అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు నంద వెంకటేష్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి మండలం రాజాపేట పెద్ద తండాకు చెందిన వెంకటేష్ నాయక్ గతంలో గిరిజన మోర్చా అధ్యక్షులుగా పనిచేశారని అతను పార్టీ కి చేసిన సేవలను గుర్తించి ఈ పదవిని ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. పార్టీకి అంకితభావంతో పనిచేసి అంచలంచలుగా ఎదగాలని మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి భరత్ కుమార్ను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని అన్నారు. భారతదేశ భవిష్యత్తు బాగుండాలంటే బిజెపికి ఓటు వేసి నరేంద్ర మోడీని మళ్లీ మూడవసారి ప్రధానమంత్రిగా చేయాలన్నారు యువత సన్మార్గంలో నడిపించేందుకు ఒక మోడీ వల్లనే సాధ్యమని ఈ సందర్భంగా వారు అన్నారు . దేశం అభివృద్ధి చెందాలన్నా ఒక యువత వలన సాధ్యమవుతుందని అన్నారు. జిల్లా మండల పార్టీ పిలుపుమేరకు తగు కార్యాచరణలను ముందుకు తీసుకువెళ్లాలని చిత్తశుద్ధితో అంకితభావంతో



పనిచేయాలని అన్నారు ఈ నియామక పత్రాన్ని అందజేసిన వారిలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి సుధీర్ భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు యాదవ్ ఉన్నారు.

# పారదర్శక, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహనే ఫ్లాగ్ మార్చ్:ఎస్సై చంద్రకాంత్



మానవపాడు, మే 3 (జనం సాక్షి)

శాంతియుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు.. మానవపాడు మండలంలోని కొర్విపాడు గ్రామంలో ఐటిబిపి బలగాలు మరియు మండల ఎస్సై చంద్రకాంత్ ఆధ్వర్యంలో.. శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై చంద్రకాంత్ మాట్లాడుతూ.రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగినది. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయుధ బలగాలతో కూడిన ఐటిబిపి సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్లో ఐటిబిపి ఇన్స్పెక్టర్ కైలాస్ రామ్, మండల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ మండలంలో పర్యటించనున్న తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు

(శ్రీరంగాపూర్ మే 3 (జనం సాక్షి)



నేడు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లాల చిన్నారెడ్డి శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి దర్శనం చేసుకున్న తర్వాత మండల కేంద్రంలో పర్యటిస్తూ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తారు. శ్రీరంగాపూర్ జడ్పిటిసి జిల్లా అధ్యక్షులు రాజేందర్ ప్రసాద్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులురాలు రాములు యాదవ్ పాల్గొని అనంతరం మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తారు. కావున ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ అధ్యక్షులు అన్ని విభాగాల అధ్యక్షులు వారి కార్యవర్గము ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాములు యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



## జోరుగా కాంగ్రెస్ ప్రచారం

నారాయణపేట జిల్లా బ్యూరో( జనం సాక్షి):

నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొంకల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం కాట్రోని చెరువులో పని చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు వెళ్లి లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్రామప్ప, సూరత్ మల్లప్ప, జోగిని హన్మంతు, కుమార్, సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వెంకట్రావు రెడ్డి గెలుపునకు ఇంటింటా ప్రచారం

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్



**దౌల్తాబాద్ మే 3 (జనం సాక్షి)**

బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలుపు కోరుతూ దౌల్తాబాద్ మండల పరిధిలో దొమ్మాట, తిరుమలాపూర్ గ్రామాలలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సయ్యద్ రహీముద్దీన్, మండల నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాణాలు పణంగా పెట్టి కేసీఆర్ తెలంగాణ సాధించడంతో పాటు బీడు భూముల్లో గోదావరి నీళ్లను పారించాడన్నారు. ఇంటింటికి తాగునీళ్ళు, రైతుబంధు, రైతు బీమా, 200 పింఛన్ ను 2000లకు పెంచడం జరిగిందన్నారు. ఎన్నికల్లో 6 గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బుట్టదాఖలు చేయడం జరిగిందన్నారు. ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్ రావు చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తాయని, కేసీఆర్ తెలంగాణ ప్రజల కేంద్రంగా పనిచేస్తారని తెలిపారు. కలెక్టర్‌గా పనిచేసిన వెంకట్రామరెడ్డి 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందించడం జరుగుతుందన్నా రు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఓట్లు వేసి ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్,దొమ్మాట మాజీ సర్పంచ్ పూజిత వెంకట్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వేమ శ్రీనివాస్, కో ఆప్షన్ హైమదు, మండల ఉపాధ్యక్షుడు నర్ర సత్యం,మండల యూత్ అధ్యక్షుడు నర్ర రాజేందర్, మాజీ సర్పంచులు గడ్డమీద భాగ్య ఎల్లం, సర్వ్ గారి యాదవ్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు సల్ల స్వామి, బిఆర్ఎస్ నాయకులు గంగాధర్ రవీందర్, రమేష్ గౌడ్, బొట్కా సత్తయ్య, నాగరాజు, సత్తయ్య, లక్ష్మీనారాయణ, కన్నా రెడ్డి, బాల్ రెడ్డి, రమేష్, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బెజ్జంకి, మే 3, (జనం సాక్షి):**



మండల కేంద్రం లో శుక్రవారం ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దొంతరవేని మహేష్ ఆధ్వర్యంలో 65వ అఖిల భారత యువజన సమాఖ్య ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు పాల్గొని జెండా ఆవిష్కరిం చారు. అనంతరం మధు మాట్లాడుతూ 1959 ఏప్రిల్ 28నుండి మే 3 వరకు ఢిల్లీలో జాతీయ మొదటి మహా సభ నిర్వహించారు. ఉధృతంగా సాగిన మే 3 వ తేదీన అఖిల భారత యువజన సమాఖ్య ఆవిర్భవించింది అని అన్నారు. దేశంలోని యువత సోషలిస్ట్ భావజాలాన్ని నింపడానికి ఆనాడు ఆ మహాసభకు 11 రాష్ట్రాల నుండి 2050 మంది ప్రతినిదులు హాజరై అట్టి మహాసభను విజయవంతం చేశారు. 65 సంవత్సరాల పాటు నిరంతరంగా యువతి యువకులకు అండగా ఉంటూ ఈ పాలక ప్రభుత్వాల పై సమస్యలపై పోరాడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, ఏఐవైఎఫ్ నాయకులు కల్లూరి బాలమల్లు, కట్కూరి నరేష్, అలీ సాబ్, రొడ్డ చరణ్, పందుగ పర్శరాములు, కుంభం రాములు, సంగెం కృష్ణ, అంతటి సురేష్, రూపేష్ పాల్గొన్నారు.

# నీలం మధును భారీ మెజార్టీతో గెలిపిస్తాం

## కాంగ్రెస్ నాయకుడు దాకోల్ల ఆంజనేయులు గౌడ్

**దౌల్తాబాద్ మే 3 (జనం సాక్షి)**



రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధును భారీ మెజార్టీతో గెలిపిస్తామని కాంగ్రెస్ నాయకుడు దాకోల్ ఆంజనేయులు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా యువ నాయకుడు నీలం మదును భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. బిజెపి పార్టీకి క్యాడర్ లేదని, బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజా పరిపాలన కొనసాగిస్తుందని,పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని రాబోయే ఎన్నికల్లో ఎక్కువ ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని అన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ షెట్కర్ ఘనవిజయం ఖాయం

## మాజీ ఎంపీటీసీ బస్వరాజు పటేల్

**నాగల్గిద్ద మే 03 (జనం సాక్షి)**



జరగబోయే జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ లక్ష మెజారిటీతో గెలుపొందుతున్నట్లు మండల్ మాజీ ఎంపీటీసీ బస్వరాజ్ పటేల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో సురేష్ షెట్కార్ ఎంపీగా పనిచేసినప్పుడు అభివృద్ధి చెందింది తప్ప తరువాత బీబీ పాటిల్ వచ్చాక చేసింది ఏమీ లేదు చెప్పుకోవడం కొండంత చేసింది గోరంత అని మాజీ ఎంపీటీసీ బస్వరాజ్ పటేల్ తెలిపారు. బిబి పాటిల్‌కు ఉన్నటువంటి బిజినెస్‌లను కాపాడుకోవడం కోసం పది సంవత్సరాలు టిఆర్ఎస్‌లో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం రాకపోవడంతో సెంట్రల్‌లో బిజెపి ప్రభుత్వం ఉండడంతో బిజెపిలోకి వెళ్లి టికెట్ తీసుకొని బిజినెస్ కాపాడుకోవడం కోసం ఇప్పుడు దేశభక్తి పైన ప్రేమ ఉన్నట్లుగా మాట్లాడుతున్నాడు ఇన్ని రోజులు లేని ప్రేమ ఇప్పుడే ఎలా గుర్తుకొస్తుంది అని తెలిపారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**చేర్యాల మే 03 (జనం సాక్షి):**



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతోంది. కాంగ్రెస్ జనగామ డీసీసీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సమక్షంలో మద్దూర్ మండలంలోని సలాక్ పూర్, గాగిల్లాపూర్, మద్దూర్ గ్రామాలు, దుల్మిట్ట మండలంలోని బెక్కల్, హనుమతాండ, లింగాపూర్ గ్రామాల నుండి, చేర్యాల మున్సిపాలిటీలోని సీనియర్ నాయకాలు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. వారికి కొమ్మూరి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

## అవకాశవాద, మతోన్మాద రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించండి

**కొమురవెల్లి మే 03 (జనం సాక్షి)**



భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాద, మతోన్మాద పార్టీల అభ్యర్థుల ను ఓడించాలని, సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తడూరి రవీందర్ అన్నారు. ఈ రోజు కొమురవెల్లి మండలం కిష్టం పేట్ గ్రామంలో హమాలి కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు కోసం పోరాడు తున్న సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేయాలని కోరారు. ఏనాడు కూడా కార్మికుల గురించి మాట్లాడని కాంగ్రెస్, బీజేపీ, తెరాస అభ్యర్థు లను ఓడించాలని అన్నారు. ప్రజల సమస్య లపై అవగాహనా కలిగిన ఏకైక నాయకుడు జహంగీర్ అని అన్నారు. డబ్బులు పంచి గెలి చినా నాయకులు ప్రజల గురించి ఆలోచిం చారాని అన్నారు. బీజేపీ కేంద్రంలో అధికార ంలో ఉన్న 10 ఏండ్ల కాలంలో ప్రజలపై భారాలు మోపిందని అన్నారు. కార్మిక చట్టాలు మార్చిన బీజేపీ కి ప్రజలు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. 2లక్షలు రుణమాఫీ చేయని కాంగ్రెస్ కు ఎందుకు ఓట్లు ప్రశ్నించారు. ఆగష్టు 15 నాటికి రుణమాఫీ చేస్తామని చెప్పడం అంటే ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటి కాదని అన్నారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి గుర్తు అయినా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి జహంగీర్ ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో హమాలీ సంగం గ్రామ అధ్యక్షులు మాదాసు యాదయ్య, నాయకులు వెలికట్ట కనకయ్య, రవి, పేర్ల రాములు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో పలువురు చేరికలు

**కోహెడ మే 03 (జనం సాక్షి)**



మండలంలోని చెంచెల్ చెర్వుపల్లి గ్రామ ఎంపీటీసీ తూటి సుజాత –బాపురెడ్డి తన అనుచరులు, నారాయణపూర్ మాజీ ఎంపీటీసీ కోహెడ వైస్ ఎంపిపి కనుగారి నాగలక్ష్మి –రాజేందర్ రెడ్డి ,తీగలకుంటపల్లి మాజీ సర్పంచ్ పొన్నాల శంకర్ తన అనుచరులతో బీజేపీలో చేరారు. వారికి కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యదర్శి సంజయ్ కండువా కప్పి బిజెపి పార్టీలోకి స్వాగతం పలికారు. పార్టీలో చేరినవారు హరి మధు, దానబోయిన యాదయ్య, వెంకటయ్య, అంతుగారి సాయిరెడ్డి, సతీష్, లింగంపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్, మద్దెల సంపత్, వేముగంటి సురేష్, పున్నం తిరుపతి, తిప్పారవేని నరేష్, మైలరవు రాములు, రేవోజు రామాచారి, బింరెడ్డి అనిల్ రెడ్డి, పొన్నాల రవి, మహిళలు జి. పద్మ, ఎం. లింగవ్వ, అంజవ్వ, లింగంపల్లి సరవ్వ, బి. పద్మ, ఐలవేని తార, లక్ష్మి, సమ్మవ్వ, మామిడి కవిత, అమ్మాపురం లాస్య, గౌరవేని శోభ, డి. రాజవ్వ, యూ. రాజేశ్వరి, జి. మాధవి, రేవోజు లక్ష్మీ, పోతు సుజాత, పిడిశెట్టి రజిత, మనెవ్వ, రాజేశ్వరితో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఖమ్మం వెంకటేశం, ఏనుగుల సందీప్‌తో పాటు నాయకులు మ్యాకల రజినీకాంత్ రెడ్డి, పిల్లి నర్సయ్య గౌడ్,మ్యాకాల సురేందర్ రెడ్డి, గాజుల వెంకటేశ్వర్లు, నాగు అజయ్, పిడిశెట్టి తిరుపతి, అందవేని రాములు, మౌటం రాజు, గుర్రం వెంకటరెడ్డి, పిడిశెట్టి సంపత్, దండబోయిన రాజయ్య, తదితరులున్నారు.

# సొంత వాహనానికి టాక్సీ బిల్లు తీసుకుంటున్న మున్సిపల్ కమిషనర్

**తూప్రాన్ ఏప్రిల్ 3(జనం సాక్షి) :**

సొంత వాహనానికి టాక్సీ పేరుతో కార్మికున్ని డ్రైవర్ గా వాడుకుంటూ మున్సిపల్ నిధులను దుర్వినియోగం చేస్తున్న తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ వ్యవహారం ఇది . మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న కాజా మొయినుద్దీన్ తన సొంత కారు( టీఎస్12ఈజె1310)ను వాడుకుంటూ మున్సిపల్ నిధుల నుండి ప్రతినెల 33,000 రూపాయలు అలవెన్స్ తీసుకుంటున్నారు. ఇది గాక అదనంగా ప్రతినెల డీజిల్ బిల్లు తీసుకుంటున్నారు. ఇదే కాక మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికున్ని యాదగిరిని డ్రైవర్‌గా వాడుకుంటున్నారు. టాక్సీ ప్లేట్ కారు వాడాల్సి ఉండగా నిబంధనలను తుంగలో తొక్కి మున్సిపల్ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. తూప్రాన్ కమిషనర్ సొంత వాహనాన్ని వాడుకుంటూ నెలసరి అద్దె తీసుకుంటూ డీజిల్ మరియు మున్సిపాలిటీకి సంబంధించిన కార్మికుడు యాదగిరిని పర్సనల్ డ్రైవర్గా వాడుకుంటూ నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ నిధులను దుర్వినియోగ పరుస్తున్న మున్సిపల్ కమిషనర్‌పై జిల్లా అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.